విశాలాంధ్ర శ్రీకాకుళం

పేజి నెం. 11

శుక్రవారం 10, మే 2024

స్ట్రాంగ్ రూములు వద్ద ఇబ్బందులు లేకుండా చర్యలు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : జిల్లాలో ఈనెల 13న పోలింగ్ అనంతరం శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల చిలకపాలెంలో ఈవీఎంలను భద్రపరిచే కేంద్రాలను ఎన్నికల పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శేఖర్ విద్యార్థి సీనియర్ ఐపీఎస్ అధికారి దిగంబర ప్రధాన్ జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూహం ఎస్పి జి.ఆర్ రాధిక గురువారం పరిశీలించారు జిల్లాలను వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చే ఈవీఎంలను తీసుకునే రిసెప్షన్ కేంద్రాలను వీటిని భద్రపరిచే స్ట్రాంగ్ రూములను వీరు పరిశీలించారు రిసెప్షన్ స్ట్రాంగ్ రూముల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు వాహనాల పార్కింగ్ రూట్ మ్యాప్ ఇతర సదుపాయాలపై చర్చించారు ఎలాంటి లోపాలు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలపై చర్చించారు ఈ కార్యక్రమంలో జెసి ఎం నవీన్ మున్సిపల్ కమిషనర్ తమీమా అన్సారిగా అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా అడిషనల్ ఎస్పీ ప్రేమ్ కాజల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలి

- ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటీ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడాలని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్య పుట్టుగలో నెలవంక పంచాయతీ నుండి బెంతోరియా సామాజిక వర్గానికి చెందిన గ్రామ వాలంటీర్ బిసాయ్ మేఘనాదంతోపాటు కొమ్ము పుట్టుగ గ్రామ వాలంటీర్ టెంక మాధవ్, వడ్డిపుట్టుగ గ్రామం నుండి నీలాద్రి బిశాయి, నిరంజన్ బిసాయ్, రామకృష్ణ బిసాయ్, నెలవంక గ్రామము నుండి పైల మోహన్‌రావు, దుర్గంపుట్టుగ నుండి మాజీ సైనికుడు దేవదాసు రెడ్డి వైసీపీ పార్టీని వీడి టీడీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అశోక్ తెలుగుదేశం పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ వైసీపీ రాక్షస పాలనకు ప్రజలు విసుగు చెందారని త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి దేశం గూటికి చేరిన 50 రైతు కుటుంబాలు

విశాలాంధ్ర-పొందూరు: రాష్ట్రంలో వైసీపీ జనం కళ్ళముందే దర్జాగా రైతుల భూములను కొల్లగొట్టే ధోరణికి అవలంబిస్తున్నందున బొడ్డేపల్లి, మొదలవలస, పొందూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాల రైతాంగం బొడ్డేపల్లి దాము ఆధ్వర్యంలో గురువారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసిపి పార్టీకి గుడ్ బై చెప్పి ఆమదాలవలస నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ సమక్షంలో దేశం గూటికి చేరారు. జగన్మోహన్ రెడ్డి రైతు బిడ్డగా భావించే మే కానీ, అందంగా ఉన్న మేడిపండును పొట్ట విప్పి చూస్తే అంద వికారంగా కనిపించే మోసపూరితమైన క్రిమి లాంటి పురుగు వాడిగా గుర్తించలేదని ఇటువంటి మోసపూరిత వ్యక్తులకు గుణపాఠం చెప్పేందుకు వైసిపి విడి టిడిపి తీర్థం పుచ్చుకున్నామని దాముతో కూడిన రైతు బృందం వెల్లడించింది. ప్రజలకు మభ్యపెట్టే మాయదారి మాటలు చెప్పడానికే జగన్మోహన్ రెడ్డి పనికొస్తాడే తప్పా? రాష్టాభివృద్ధికి పనికిరాడని వారు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగ నాయకులు(చిన్న రంగా) మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్ రావు, మండల టిడిపి ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి నాయుడు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులుమద్దిల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ దండా రవికుమార్, దేశం నేతలు మొఖర సత్యనారాయణ, రాంబిల్లి రాంబాబు, వార్డు సభ్యులు కొండల పద్మ, పోలాకి బాలకృష్ణ, కొండల రాజారావు, అనకాపల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక స్వావలంబన కోసమే సూపర్ సిక్స్ పథకాలు

- సంక్షేమంతో పాటు అభివృద్ధికి స్వాగతం పలుకుదాం
- ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర-కవిటీ: మహిళలు ఆర్థికంగా పరిణితి చెంది అన్ని వర్గాలలో సముచిత స్థానంతో ముందుకెళ్లాలని ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెడుతోందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల తెలిపారు. ఈమేరకు గురువారం బల్లిపుట్టుగ పంచాయతీ పరిధిలోగల గ్రామాలలో తెదేపా నాయకులు రెయ్యి కోదండ కృష్ణతో కలిసి నీలోత్పల విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలోత్పల మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు.అభివృద్ధిని విస్మరించి సంక్షేమం ముసుగులో సర్వం దోచుకున్న ప్రభుత్వం వైకాపా అన్నారు.అటువంటి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు తెదేపా, జనసేన బిజెపి కూటమిగా ఏర్పడ్డాయన్నారు.తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే విజన్ వున్న నాయకుడు చంద్రబాబు నాయుడు నాయకత్వం కావాలని తెలిపారు.రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి బటన్ నొక్కానని అబద్ధపు మాటలు జగన్‌రెడ్డి చెబుతున్నాడని విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయకత్వం అవసరమని అందుకు ఎమ్మెల్యేగా బెందాళం అశోక్,ఎంపీగా రామ్మోహన్‌నాయుడుకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

వేతన ఒప్పందంపై సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : మండలం పైడిభీమవరం ఎపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఆవరణలో యాజమాన్యం గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో యు.ఎన్.బి.రాజు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్పొరేట్ హెచ్.ఆర్ హాజరయ్యారు. కాంట్రాక్టర్లు, పలువురు కార్మికులు మరియు ఇతరులు హాజరైన ఈ సమావేశములో అనేకమంది కాంట్రాక్టర్లు మరియు కార్మిక ప్రతినిధులు గడిచిన మార్చి నెలాఖరుతో పూర్తయిన వేతన ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ వీలైనంత త్వరగా మెరుగైన నూతన ఒప్పందం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా కొంతమంది కార్మికులు/ ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుతం కార్మికుల స్థితిగతులు మెరుగుపడ్డాయని తెలుపుతూ అందుకు ప్రత్యక్షముగా మరియు పరోక్షంగా కారణమైన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ మెరుగైన వేతన ఒప్పందం కొరకు కార్మికులందరూ ఎదురుచూస్తున్నారని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూ. ఎన్. బి రాజు మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి కార్మికుల స్థితిగతులు మరియు పని పరిస్థితులు క్షుణ్ణంగా తమకు మరియు యాజమాన్యానికి పూర్తి అవగాహన ఉన్నదని తెలియచేశారు. నూతన వేతన ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ స్థానికంగా ఉన్న అనేక అంశాలను బేరీజు వేసి తద్వారా మెరుగైన మరియు అందరికి ఆమోదయోగ్యమైన ఒప్పందం త్వరలో పూర్తిచేస్తామని కాంట్రాక్టర్లకు మరియు కార్మిక ప్రతినిధులకు తెలియపరిచారు. సదరు వేతన ఒప్పందం అమలుకావాల్సిన ఏప్రిల్ 2024 నెలనుండి అమలులోకి వస్తుందని కావున ఈ విషయం లో ఎవరికీ ఎటువంటి సంకోచము లేదా అనుమానానికి ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హాజరైన కాంట్రాక్టర్లు, కార్మికులు మరియు వారి ప్రతినిధులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక పరిశ్రమ ప్రతినిధులు కమలాకర్‌రెడ్డి, బోడి సత్యనారయణ, డి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పంచాయతీలో వైసీపీ నాయకులు ప్రచారం

విశాలాంధ్ర-సంతబమ్మాలి : ఎన్నికల ప్రచారంలో భాగంగా సంతబొమ్మాలి మండలం నరసాపురం గ్రామంలో వైసీపీ పార్టీ ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ తో పాటు పలువురు నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి తిలక్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు, అన్ని వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, మండల్ జడ్పిటిసి పాల వసంతరేడ్డి, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కోత సతీష్, నరసాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ దుక్క భూషణ్ రెడ్డి, మండల జేసీసీ కన్వీనర్ మోడీ భాస్కర్ రెడ్డి తోపాటు పలు పంచాయతీకి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాన్నను, అన్నయ్యను గెలిపించండి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: టెక్కలి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యార్థిగా మా నాన్న కింజరాపు అచ్చెన్నాయుడును, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా అన్నయ్య కింజరాపు రామ్మోహన్ నాయుడును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారీటితో గెలిపించాలని కింజరాపు క్రిష్ణమోహన్ నాయుడు ప్రజలకు కోరారు. ఆయన మండలం కొత్తపేట పంచాయతీలో టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపి సంక్షేమ పథకాలు అందజేయటం జరుగుతుందో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మక్క లక్ష్మణరావు, ధర్మాన నాగరాజు, జనసేన టెక్కలి నియోజకవర్గ నాయకులు పల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై అక్రమ మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా పెంచారు. ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో ఒడిశా వైపు నుంచి సోంపేట, పలాస వైపు వెళ్లే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేస్తున్నారు. భారీ వాహనాలు, బస్సులు, కార్గో కంటైనర్లు తదితర వాహనాలను సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మద్యం సరఫరా, రవాణా అక్రమ తరలింపు మొదలైన చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని సిఐ జైభీం హెచ్చరించారు. అక్రమ మద్యం అమ్మకాలు, అక్రమ మద్యం రవాణా గూర్చి ఎవరికైనా తెలిసినా 9440902358 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ దాడుల్లో ఎస్సై చంద్రమోహన్, సిబ్బంది మోహనరావు, కాంతారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాబును మళ్ళీ రప్పిద్దాం

విశాలాంధ్ర-పోలాకి: ఆదర్శవంతమైన పాలన కోసం రాష్ట్రం అభివృద్ధి చెందుటకు బాబును మళ్ళీ రప్పిద్దాం ని నరసన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన అన్నారు. గురువారం ఊరజాంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి కార్యక్రమం అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న దుష్ట పాలన అవినీతి రాష్ట్రంగా దేశంలో ఖ్యాతి పొందిందని అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలాకి మాజీ జిల్లా ప్రాదేశిక సభ్యులు రోనంకి కృష్ణంనాయుడు బిజెపి జిల్లా నాయకులు కిల్లి లక్ష్మణ రావు సంపతిరావు తేజస్వరరావు యాట్లబసవలస మాజీ నీటి సంఘం అధ్యక్షులు సంపతిరావు రామన్న పోలాకి మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు అన్నెపు ధర్మారావు కిల్లి భీమారావు పలువురు తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి రెడ్డి శాంతి భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరులో పాతపట్నం వైసిపి అభ్యర్థి ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి గురువారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. పారాపురం నుండి కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి వరకు ఆమె ర్యాలీలో పాల్గొన్నారు. మరోసారి వైసిపికి పట్టం కట్టి సిఎంగా జగన్‌మోహన్ రెడ్డిని చెయ్యాలని ఎంఎల్‌ఏ రెడ్డి శాంతి అన్నారు. జనాలు పెద్దఎత్తున ఈర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో ఎంఎల్‌ఏ శాంతి ముందు బాగా ఉండగా ఆమె వెంట కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి, వైసిపి నాయుకులు గోగుల వరప్రసాద్, పడాల లక్ష్మణరావు, జి.ఆనంద రావు, తోట నంద కుమార్ ముఖ్యులున్నారు.

పల్లెల్లో హోరెత్తిన కూన రవి రోడ్ షో

విశాలాంధ్ర-పొందూరు : ఆమదాలవలస నియోజకవర్గతెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగాకూన రవికుమార్ గురువారం మండలంలోని లుట్టపేట, యాగాటిపేట, ఎస్ ఆర్ ఎన్ కోలని, కింతలి, కనిమెట్ట గ్రామాల్లో టీడీపీ ఎమ్మెల్యే ఆభర్ది కూన రవికుమార్ పల్లెల్లో ప్రచారాన్ని హెూరెత్తించారు. అన్నింటా రోడ్డుషోకు గ్రామస్తుల నుంచి అపూర్వస్పందన వచ్చింది. రవికుమార్కు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు నీరాజనం పట్టారు. రవికుమార్ ప్రసంగాలకు గ్రామస్తులు బ్రహ్మారథం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చీగిలిపల్లి రామ్మోహన్, నాయకులు కూన సత్యనారాయణ, అన్నెపు రాము. బలగ శంకరబాస్కర్,బడాన శేషాగిరి నాయుడు, వందాన మురళికృష్ణ, సిపాన శ్రీరంగనాయకులు, పైడి రామప్రసాద్, హనుమంతురావు,సీహెచ్ వాసుదేవరావు, ఖండాపు శ్రీను, బి. దాము, అప్పలనాయడు, లోలుగు వెంకట్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీఓల కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.మనజీర్ జిలానీ సమూన్ పీవోలు, ఏపీఓలను దిశా నిర్దేశం చేయాలని ఆర్.ఓలకు ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నుండి ఎనిమిది నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలో చేపడుతున్న పనులపై ఆరాతీశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. పి.ఓలు, ఎ.పి.ఓలు చేపడుతున్న పనులపై ఆర్.ఓ లు ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై మాదిరి పోలింగ్ ఎలా నిర్వహించాలో స్వయంగా వారి చేతుల మీదుగా తెలుసుకోవాలన్నారు. మాదిరి పోలింగ్ చేశాక ఆ స్లిప్పులను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనంతరం సిఆర్సి(క్లోజ్ రిజల్ట్ క్లియర్) తప్పనిసరిగా చేసిన తర్వాతనే సాధారణ పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఈవీఎంలు మొరాయిస్తే ఏమి చేయాలో ప్రతి ఒక్క పిఓ, ఏపీఓకు తెలియాల్సి ఉందన్నారు. ఈవీఎంలో ఒక ఓటు పడిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తితే రెండో ఈవీఎంను వినియోగించాలని పోలింగ్ పూర్తయిన పిదప మొదటి ఈవియం తో పాటు రెండో ఈవీఎంను కూడా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సిన బాధ్యత పిఓపై ఉందన్నారు. పోలింగ్ జరిగే సమయంలో అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే ఆ విషయం వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారికి, ఏఆర్ఓకు, రిటర్నింగ్ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నియోజకవర్గాల ఆర్వోలు నూరుల్ ఖమర్, భరత్ నాయక్, సి.హెచ్ రంగయ్య, లక్ష్మణ మూర్తి, రామ్మోహన్, సుదర్శన్ దొర, అప్పారావు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

పలాసలో నువ్వా..నేనా..?

ఉత్కంఠ రేపుతున్న ఎన్నికలు...!

విశాలాంధ్ర-పలాస : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది పలాస నియోజవర్గంలో ఉత్కంఠ రేపుతోంది. మరో మూడు రోజుల్లో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో పలాస నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. వైసీపీ అభ్యర్థి,మంత్రి డా. సీదిరి అప్పలరాజు, ఉమ్మడి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌతు శిరీషల మధ్య గట్టి పోటీ నెలకొంది. 2019లో జరిగిన ఎన్నికలకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు ఎంతో తేడా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య నువ్వా.. నేనా.. అన్న రీతిలో పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నియోజవర్గంలో వీరిద్దరితో పాటు ఇండియా కూటమి తరపున కాంగ్రెస్ అభ్యర్థి గా మజ్జి త్రినాథ్ బాబు, బి ఎస్ పి అభ్యర్థిగా నగిరి శ్రీనివాసరావు, జయభారత్ పార్టీ తరపున అనిల్ రాజ్, భారత చైతన్య యోజన పార్టీ తరుపున మోటూరు అప్పలరాజు, సిపిఐ లిబరేషన్ పార్టీ తరఫున పోతనపల్లి కామేశ్వరరావు, స్వతంత్ర అభ్యర్థులుగా టి. జయరాం, డి. వీరస్వామి, కె. వెంకటరమణమూర్తిలు అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల మినహా ఈ అభ్యర్థులంతా వైసిపి, ఎన్డీఏ కూటమిలకు సంబంధించిన ఓట్లు ఏ మేరకు చీల్చుతారనేది చర్చనీయాంశమైయింది. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి మంత్రి డా. సీదిరి అప్పలరాజు అప్పటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా భారీ స్థాయిలో ఆర్థిక వనరులు ఖర్చు చేశారు. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి శిరీషపై 16,200 మెజార్టీతో అప్పలరాజు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఖర్చు చేసిన దాంట్లో కేవలం 25 శాతం మాత్రమే ఆర్థిక వనరులు ఖర్చు చేసిన గౌతు శిరీష ఓటమి పాలయ్యారని అప్పట్లో ప్రచారం జరిగింది. ప్రస్తుతం గౌతు శిరీష కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఖర్చు చేసే విధంగా టిడిపి కూటమి ఆర్థిక వనరులు వ్యయం చేస్తారో లేదో చూడాలని, గౌతు శిరీష ఆర్థికంగా ఖర్చు పెడితేనే వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు గట్టి పోటీ ఇవ్వగలరని ఆ పార్టీ శ్రేణులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కాగా నియోజకవర్గంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస, మందస,వజ్రపుకొత్తూరు మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో రాజకీయ సమీకరణాలు రోజురోజుకు శరవేగంగా మారిపోయి ఊహించని విధంగా రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో సుమారు 40 వేల మంది వలస ఓటర్ లు ఉన్నారు. వీరు జీవనోపాధి కోసం కూలి పనులు చేస్తున్నారు. ఓటర్లంతా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు తమ తమ సొంత ఊర్లకు చేరుతున్నారు. ఈ వలస ఓటర్లను ఏ రాజకీయ పార్టీలు ఇక్కడికి రప్పిస్తున్నారో బయటకు తెలియడం లేదు. వలస ఓటర్లు రాకపోకల కోసం ప్రయాణపు ఖర్చులు కూడా నెలరోజుల కిందటే ఫోన్ పే ల ద్వారా ఇక్కడ రాజకీయ పార్టీలు నగదు చెల్లింపులు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. వలస ఓటర్లు పోలింగ్ లో పాల్గొనేందుకు స్వగ్రామాలకు చేరుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. అయితే వలస ఓటర్లు ఏ పార్టీ అభ్యర్థి వైపు మొగ్గు చూపుతారో తెలియని పరిస్థితి నెలకొంది. పలాస నియోజవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు కేవలం 5000 లోపల మెజార్టీతో విజయం సాధించే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తుంది. మరి ఓటర్ల దేవుళ్ళు ఎవరికి ఆశీర్వదిస్తారో వేచి చూడాలి.

కళింగ కోమట్లు ధర్మాన వెంటే...!

- నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసింది ధర్మానే
- అందుకే ధైర్యంగా ఓటేయండని అడుగుతున్నాం
- వైసీపీ యువనేత రామ్‌మనోహర్‌నాయుడు
- ధర్మానను గెలిపిస్తే ధర్మాన్ని గెలిపించినట్టే..!
- కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు

విశాలాంధ్ర-అరసవల్లి : కళింగ కోమట్లంతా రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వెంటే ఉన్నారని, నాయకులు మారినంత మాత్రాన ప్రజలు మారిపోరని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. నగరంలోని హయాతినగరం అసిరితల్లి ఆలయం వద్ద కళింగ వైశ్య సంఘ హయాతినగరం అధ్యక్షులు పొట్నూరు సీతారాం గుప్త ఆధ్వర్యంలో కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైసీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో సచివాలయ, వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. ఎటువంటి కక్ష లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని వివరించారు. నాగావళి బ్రిడ్జి నిర్మించింది, నగరంలో 24 గంటల మంచినీటి స్కీమ్‌ను తీసుకొచ్చింది, జీటీరోడ్డు, పాలకొండ, 80 ఫీట్ రోడ్డులను అభివృద్ధి చేసింది, రిమ్స్ ఆసుపత్రిలో 900 బెడ్స్ ఏర్పాటు చేయించింది ధర్మానే అని పేర్కొన్నారు. ఇంత చేశాం కాబట్టే మీ ముందుకు ఇంత ధైర్యంగా ఓటు అడగగలుగు తున్నామని ప్రజలకు తెలిపారు. ధర్మాన ప్రసాదరావు 80 ఫీట్ ను అభివృద్ధి చేస్తే ఎంపీ రామ్మోహన్‌నాయుడు అదే రోడ్డులో ఇళ్లు కట్టుకుంటాడు. ధర్మానకు కళింగ వైశ్యులు వ్యతిరేకులని దుష్ప్రచారం చేస్తూ ప్రజలకు అబద్ధాలు చెప్పి నమ్మించాలని చూస్తున్నారని చెప్పారు. పొట్టిశ్రీరాములు మార్కెట్‌ను కూడా అభివృద్ధి చేసి కళింగ వైశ్యులు హాయిగా వ్యాపారాలు సాగించుకునేలా అవకాశం కల్పించారన్నారు. కళింగ వైశ్యులకు, ధర్మాన ప్రసాదరావుకు ఉన్న అనుబంధాన్ని ఎవ్వరూ విడదీయలేరని వివరించారు. కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ జగన్‌మోహనరెడ్డి ఎంతో దార్శనీకతతో ఆలోచించి ఆర్థిక నిపుణులతో చర్చించి మ్యానిఫెస్టోను రూపొందించారని, అమలుకాని హామీలను జగన్‌మోహనరెడ్డి ప్రజలకు ఇవ్వరని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావును గెలిపించాలని అభ్యర్థించారు. ధర్మానను గెలిపిస్తే ధర్మాన్ని గెలిపించినట్టేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళింగ కోమటి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కోణార్క్ శ్రీను, ఊన్న నాగరాజు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు చీమల తారకేశ్వరరావు, అప్పన్న, అంధవరపు శ్రీను, కనపల తేజ, ఎడ్ల వెంకట్, దూసి నాగేశ్వరరావు, జామి వెంకటరమణ, కొత్తకోట రమేష్, బోటు భాస్కర్, పొట్నూరు గోవిందరావు, జామి శంకరరావు, వైశ్యరాజు శ్రీనివాసరావు, పొట్నూరు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

విశాలాంధ్ర-ఆమదాలవలస: సోమవారం జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని శ్రీనివాసచార్యులుపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీనివాసచార్యులపేట అక్కులపేట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఈవీఎం నమోనాపైన ఓటర్లకు అవగాహన కల్పించారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్‌కు, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి మల్లేశ్వరరావు అక్కులపేట సర్పంచ్ ప్రతినిధి సింహాచలం ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర-కవిటీ: ఓటు వజ్రాయుధంలాంటిదని ఓటును ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం గోవిందరావు అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని కొజ్జిరియా గ్రామంలో ఉపాధి కూలీలకు ఓటుపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మన ఓటుతోనే మన భవిష్యత్ ముడిపడివుందని ఈనెల 13న ప్రతీ ఒక్కరూ ఓటును వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీవో కె.భాస్కర రావు, టీఏలు, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

జోడు గుర్రాల జోరు.. కార్యకర్తలకు హుషారు..

విశాలాంధ్ర-గార: మూడు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి తెర పడనుండడంతో కూటమి అభ్యర్థులు జోరు పెంచారు. యువనాయకులు రామన్న, శంకరన్నల ద్వయం నియోజకవర్గంలో నగరంతో పాటు గ్రామీణ, గార మండలాలపై దృష్టి సారించారు. ప్రచారానికి వున్న తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రాంతాలను పర్యటించేలా, ప్రజలకూ చేరువయ్యేలా రోడ్డు షోలతో ప్రచారాన్ని ముమ్మరం చేసారు. అందులో భాగంగా గురువారం గార మండలంలో చేపట్టిన రోడ్డుషో కు స్థానికులు బ్రహ్మారథం పట్టారు. యువనాయకులకు తోడుగా యువత, కార్మిక, కర్షక వర్గాలు సైతం వారి వెంట తరలి వచ్చారు. కూర్మనాధుని ఆశీస్సులతో శ్రీకూర్మంలో ప్రారంభమైన రోడ్డు షోకు అడుగడుగునా ప్రజల అదరాభిమానాలు, ఆశీర్వాదాలు అందించగా కొత్తూరు సవిరిగాం, సతివాడ. నిజామాబాద్, తూలుగు, ఆమదాలపాడు, పెద వత్సవలస, పేర్లవాని పేట, మొగదాల పాడు, కొమరవాని పేట. కొర్ని మీదుగా గార మండల కేంద్రం వరకు సాగింది. మిగింపు సందర్భంగా భారీ ఎత్తున హాజరైన ప్రజానీకాన్ని ఉద్దేశించి యువనాయకులు మాట్లాడారు. వైకాపా అరాచక పాలనకు మరెన్నో రోజులు గడువు లేదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మొదలు ఆ పార్టీ నేతలు ప్రజా కోర్టులో శిక్ష అనుభవించానున్నారని పేర్కొన్నారు. అయిదేళ్ల పాటు ప్రజలను నిర్లక్ష్యం చేసారని, రాష్ట్రాన్ని లూటీ చేసారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఈ అభివృద్ధి పని పూర్తి చేసాం అని ఒక్కటైనా చూపించగలరా అని ప్రశ్నించారు. పాలన ప్రారంభంతోనే రివర్స్ టెండరింగ్ అని, రాష్ట్ర అభివృద్ధిని రివర్స్ చేసారని మండిపడ్డారు. మద్య నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి చవకబారు మద్యంతో కోట్లు కూడగట్టుకున్నారని, అక్కాచెల్లెమ్మల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆరోపించారు. ధరల మోత, పన్నుల వాతతో సామాన్యుల నడ్డి విరిచారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో పాలకులకు బుద్ధి చెప్పేలా కూటమిని ఆశీర్వదించి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రామ్మోహన్ నాయుడు. గొండు శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేశాం : కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: సాధారణ ఎన్నికల నిర్వహణకు సర్వ సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. ఈనెల 13 న రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమలు అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం కలెక్టరేట్ హాల్ నుంచి హాజరైన జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్, జిల్లా ఎస్పీ జి. ఆర్.రాధికతో కలసి మాట్లాడారు. శాంతి భద్రతల నిర్వహణ, బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతి సదుపాయాలు, పోలింగ్ సిబ్బంది వివరాలు, వెబ్ కాస్టింగ్, ఎలక్ట్రోల్ రోల్, పోలింగ్ సిబ్బందికి వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై తీసుకున్న చర్యలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ఈవీఎంలలో ఏవైనా సాంకేతిక లోపం తలెత్తితే అప్పటికప్పుడు పునరుద్ధరించేందుకు, లేదా కొత్తవి ఏర్పాటు చేసేందుకు ఆయా పోలింగ్ కేంద్రాలకు 15 నిమిషాల్లోనే చేరుకునేలా 21 మందితో బెల్ ఇంజనీర్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. క్యూ లైన్ల నిర్వహణ కోసం ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికొద్యోగుల సేవలను వినియోగిస్తు న్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్సో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ ఎం గణపతి రావు, నోడల్ అధికారులు తదితరులు ఉన్నారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దాం

పోలాకి జిల్లా ప్రాదేశిక సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-పోలాకి: సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామని పోలాకి జిల్లా ప్రాదేశిక సభ్యులు ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం సుసరాం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న పాలన అవసరమని రాష్ట్రానికి జగనన్నే ఆధారమని అన్నారు. సర్పంచ్ దుంపల ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నరసన్నపేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుంపల భాస్కరరావు, వైసిపి మండల అధ్యక్షులు కనితి కృష్ణారావు, కనితి సత్తిబాబు, రెంటికోట త్రినాధరావు, చింతాడ ఉమామహేశ్వరరావు, పలువురు మండల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించండి

విప్లవ, ప్రజాస్వామిక, పోరాట శక్తులను బలపర్చండి..

సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి

తాండ్ర ప్రకాష్ పిలుపు

విశాలాంధ్ర-పలాస: రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు మే 13న జరగబోతున్న నేపథ్యంలో ప్రజలు ఆలోచన చేసి సరైన నిర్ణయాన్ని తీసుకోవాలని ఈ ఎన్నికల్లో విప్లవ, ప్రజాస్వామిక, పోరాటశక్తులను బలపరచాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపు నిచ్చారు. గురువారం పలాస మండలం మాకన్నపల్లి, బొడ్డపాడు, నీలావతి గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరెస్సెస్-బిజెపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు ప్రజలు సమాయత్తం కావాలని కోరారు. బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించాలనీ బిజెపితో కుమ్మక్కైన వైసిపిని ఎండగట్టి, తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి పరిపాలన సాగిస్తోందని, మనువాద, కార్పొరేట్ అనుకూల ఎజెండాతో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు సేవచేస్తూ, దేశంలోని సకల సంపదలను దోచిపెడుతోందని ఆరోపించారు. దేశంలో ఆరెస్సెస్-బిజెపి మెజారిటీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ మైనారిటీలపై, దళితులపై, ఆదివాసీలపై, మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు సాగిస్తూ మనువాద ఫాసిస్టు పాలన సాగిస్తోందన్నారు. ఈ 10 ఏళ్ళ పాలనలో ప్రజల కష్టాలు రెట్టింపయ్యాయని, మోడీ చెప్పిన అచ్ఛేదిన్ పెద్ద బూటకంగా రుజువైందన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని, అన్ని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల నుండి బలవంతం గా వసూలు చేస్తున్న ప్రజల సొమ్మును, ప్రజల సంక్షేమానికి కాకుండా దేశ సంపన్నులకు దోచిపెడుతోందని తాండ్ర విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను వంచించిందని, ప్రజలపై ఆస్తి పన్నులు, విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచి, చెత్తపన్నును వేసిందన్నారు. ఇసుక, గనులు, ల్యాండ్ మాఫియాలను, భూకబ్జాలను మరింతగా పెంచిందని, భూముల రీసర్వేను అస్తవ్యస్తంగా మార్చి దోపిడీ శక్తులకు అనుకూలించే భూమి టైటిల్ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలో ఒక్క నీటి ప్రాజెక్టునుగానీ, రోడ్డును గానీ నిర్మించలేదన్నారు. సచివాలయ ఉద్యోగాలు తప్ప, ఇతర ఏ ఉద్యోగాలను భర్తీ చేయలేదని, మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అన్ని ప్రజా వ్యతిరేక చర్యలకు బేషరతుగా మద్దతునిచ్చిందన్నారు. కేంద్రంతో ఘర్షణ పడకుండా లొంగుబాటు వైఖరిని ప్రదర్శించి, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలను రాబట్టలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా వున్న టిడిపి ప్రభుత్వం లో చంద్రబాబు ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు ఇప్పటికే చవిచూసారని ప్రపంచ బ్యాంకు ఏజెంటుగా, కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారి, తమ సమస్యలపై ఉద్యమించిన ప్రజలపై తీవ్ర అణచివేతను సాగించాడన్నారు. ఈ అవకాశవాద పొత్తులతో ఎలాగైనా రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రావాలని కలలుకంటూ, భవిష్యత్ లో రాష్ట్ర ప్రజలపై బిజెపి తన ఫాసిస్టు పాలనకు పునాదులు వేసుకోడానికి చంద్రబాబు అవకాశమిచ్చాడనీ విమర్శించారు. ఇండియా కూటమిలో నున్న కాంగ్రెస్, ఇతర పాలకవర్గ, ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రజావ్యతిరేక స్వభావం కలిగినవేననీ దేశంలో ఆరెస్సెస్-బిజెపి మనువాద పాలకులు బలపడటానికి కాంగ్రెసు అనుసరించిన విధానాలు కూడా కారణమయ్యాయని ఆయన తన పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. ఇండియా కూటమి పార్టీలు ప్రజానుకూల ప్రత్యామ్నాయ ఆర్థిక, సామాజిక విధానాలు ప్రకటించడంలో విఫల మవుతున్నాయని,వీరు ఆరెస్సెస్-బిజెపి నుండి వచ్చే ఫాసిస్టు ప్రమాదాన్ని సరిగా గుర్తించకుండా కేవలం ఓట్లు, సీట్లు కోసం తగవులు పడుతున్నారనీ తద్వారా అనేకచోట్ల బిజెపి ఫాసిస్టులు గెలిచే అవకాశాలను కల్పిస్తున్నారని ప్రకాష్ అన్నారు. అందువల్ల, ఫాసిస్టు బిజెపితో పాటు, దానితో కూటమి కట్టిన టిడిపి, జనసేన పార్టీలను ఓడించమని, బిజెపితో కుమ్మక్కై ప్రజా వ్యతిరేక విధానాలు సాగించిన వైసిపి పార్టీని తిరస్కరించమని ప్రజలకు తమ పార్టీ పిలుపునిస్తోందన్నారు. అదేవిధంగా ఫాసిస్టు వ్యతిరేక, సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో ముందుండే విప్లవ, ప్రజాస్వామిక, పోరాట శక్తులను బలపర్చమని న్యూడెమోక్రసీ కోరుతున్నదనీ, ఆరెస్సెస్-బిజెపి మనువాద, కార్పొరేట్ ఫాసిస్టు ఎజెండాకు ప్రత్యామ్నాయంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళలు, రైతులు, కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మేధవులు, ప్రజాస్వామిక వాదులు కలిసి సమరశీల పోరాటాలకు సమాయాత్తం కావాలని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కోరుతోందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు గొరకల బాలకృష్ణ, పోతనపల్లి కుసుమ, బర్ల గోపి, రాపాక మాధవరావు, కుత్తుం హేమ, జడే అప్పయ్య లు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు వేస్తే ఆ పార్టీ వారికే సంక్షేమ పథకాలు

టెక్కలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: టీడీపీ కూటమికి ఓటు వేస్తే అధికారంలోకి వచ్చాక టీడీపీ సానుభూతి పరులకే సంక్షేమ పథకాలు అందుతాయని, అలాంటి వారికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని టెక్కలి నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఆయన గురువారం మండలంలోగల చీపుర్లపాడు, ఊడికలపాడు, గంగుపేట, కస్తూరిపాడు, జర్జంగి, అక్కయ్యవలస, కొత్తపేట, పాకివలస, కన్నేవలస, తర్లిపేట గ్రామాలలో ఆయన పర్యటించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మేము చెప్పినవారికే పింఛన్, రేషన్ కార్డు, సంక్షేమ పథకాలు అంటూ టీడీపీ నేతలు బహిరంగ ప్రకటనలు చేస్తున్నారన్నారు. అలాంటి పరిస్థితిని తిరిగి తెచ్చుకోవద్దన్నారు. జగనన్న వర్గాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. నియోజకవర్గం

మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా నాకు, ఎంపీగా పేరాడ తిలక్‌కు ప్రజలు ఈ సారి అవకాశం ఇవ్వాలని, ప్రతి ఓటరు ఫ్యాను గుర్తుపై ఎంపీ, ఎమ్మెల్యేలకు రెండు ఓట్లు వేయాలని కోరారు. ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైస్ ఎంపీపీలు దుక్క రోజారామక్రిష్ణ, బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, బొడ్డు అప్పన్న, గడ్డవలస నాగభూషణరావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతి, కవిటి రామరాజు, గురువెళ్ళి కేశవరావు, పూజారి సత్యం, కాళ్ళ సంజీవరావు, మెట్ట సింహాచలం, అల్లు కళ్యాణి, సింగుపురం వినోద్, నేతింటి అప్పలస్వామి, హనుమంతు గోవింద్, శివారెడ్డి, గొద్దు చిరంజీవి, కాళ్ళ గణపతి, పొన్నాడ మురళిమోహన్, సింగూరు నారాయణ, నేతింటి సింహాచలం, బల్లి కామరాజు, మెట్ట శాంతారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి ..అభివృద్ధి చేస్తా..

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి గౌతు శిరీష అన్నారు.గురువారం రాజాం,మర్రిపాడు, తర్లాగడూరు, ఒంకులూరు, మెట్టూరు, గునుపల్లి, చీపురుపల్లి, శివరంపురం, గల్లి, అమలపాడు, యుద్ధానం రమకృష్ణాపురం, గోవిందపురం గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి జరిగిందని అన్నారు.వేట నిషేధ సమయం లో రూ.20 వేలు అందజేస్తామని తెలిపారు.టిడిపి నాయకులు వైఎస్ఆర్సీపీ నాయకులతో ఎంతో ఇబ్బందులు పడ్డారని ఆమె అన్నారు.ప్రజలు ఎవరికి భయపడకుండా ఓట్లు వేయాలని అన్నారు.టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. జీడి మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ దుర్గారావు, కొర్రాయి బాలకృష్ణ,పుచ్చ ఈశ్వర్ రావు, దువ్వాడ హేమాబాబు చౌదరి, కార్ని రమణ,దున్న షణ్ముఖ రావు,చింత నారాయణ ,సాంబమూర్తి, జోగి తిరుపతి, లైసెట్టి భీమరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం ప్రజలు వైసిపీ ని ఓడించాలి

తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర-ఆమదాలవలస: సొంత కుటుంబానికే న్యాయం చేయలేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఆముదాలవలస లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా రామ్ మాట్లాడారు. సొంత బాబాయి హత్యకు గురై ఐదు సంవత్స రాలు గడిచిపోయినా ఇప్పటివరకు దోషులు ఎవరో కూడా తేల్చలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తల్లి వైయస్ విజయలక్ష్మి కుమారుడు వైఖరి నచ్చక అమెరికా వెళ్లిపోయారన్నారు. మరోవైపు రక్తం పంచుకు పుట్టిన సోదరి షర్మిల ఏకంగా వేరే పార్టీలోకి వెళ్లి తన అన్న వైఖరిని ఎండ గడుతున్నారన్నారు మొత్తంగా చెప్పాలంటే జగన్ కుటుంబ సభ్యులే అతనికి ఓటు వేయొద్దని చెప్తున్నారని రామ్ ప్రస్తావించారు. ఇక వైయస్ జగన్మోహన్ రెడ్డి పోటీ చేస్తున్న పులివెందులలో ఓటమి తప్పదన్నారు. ఇక స్పీకర్ నేతృత్వం వహిస్తున్న ఆముదాలవలస తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోనూ రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓటమి పాలు అయిన తర్వాత ఇక జైలు జీవితం గడపక తప్పని పరిస్థితి ఏర్పడిందనన్నారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయితే ప్రజలు బానిసలుగా మారుతారని.. అదే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారన్నారు. విలేకరులు సమావేశంలో సన్నపాల దిల్లేశ్వరరావు, ఎన్ని శ్రీదేవి, డాక్టర్ పప్పుర్ నికుంజ, బొల్లినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భారీగా శ్రీముత్యాలమ్మ తల్లి అన్నసంతర్పణ

విశాలాంధ్ర-రణస్థలం: రణస్థలం మండల కేంద్రంలోని పచ్చని పొలాలు మధ్యలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా గురువారం మధ్యాహ్నం భారీగా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. అమ్మవారు గ్రామదేవతగా 20 ఏళ్ల నుంచి ఇక్కడే కొలువై ఉన్నారు. ప్రతీ ఏటా ఈ మాసంలో అమ్మవారికి జాతర చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 7వ తేదీన ప్రారంభమైన జాతర 9వ తేదీన ముగిసింది. ఈ మూడు దినములు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ మూడు దినంలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ భారీ అన్నసంతర్పణ కార్యక్రమం సీతంవలస, గొల్లపేట గ్రామస్థులు, జె.ఆర్.పురం పంచాయతీ ఉపాధి హామీ వేతనదారుల ఆర్థిక సహాయ సహకారాలతో నిర్వహించారు. అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించడానికి రణస్థలం, లావేరు మండలాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళా భక్తులు విశేషంగా పూజలు నిర్వహించి హారతులు పట్టారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వైసీపీ నుండి తెదేపాలోకి 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-కవిటి:మండలంలోని బెజ్జిపుట్టుగ పంచాయతీ వైస్ సర్పంచ్ కుమారుడు బొగిడియా కృష్ణతో పాటు బొగిడియాపుట్టుగ గ్రామం నుండి సుమారు 50 కుటుంబాలు వారు వైసీపీని వీడి టీడీపీతీర్థంపుచ్చుకున్నారు. బొగిడియాపుట్టుగ గ్రామం నుండి బొగిడియా వాసుదేవ్,బొగిడియా జానకిరావు, బొగిడియా విశ్వనాథం, బొగిడియా బాలాజీ, బొగిడియా చంద్రశేఖర్, బొగిడియా పాపారావు, బొగిడియా వెంకటేష్, బాసు, దానయ్య, డొంబురు, దీనబంధు, శివాజీ, దుర్యోధన, అభిరామ్, హరి, ప్రసాద్ లు బెజ్జి పుట్టుగ గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ సమక్షంలో బుధవారం రాత్రి వైసిపి నుండి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ జడ్పిటిసి సభ్యుడు పొందల కృష్ణారావు పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిరియా మనోజ్, పొందల కాళి ప్రసాద్, రుంకు సత్యనారాయణ, పొందల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

శిష్టకరణ కార్పొరేషన్ చైర్మన్ కంటిమహంతి అనూష పట్నాయిక్

విశాలాంధ్ర-అరసవల్లి: ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధించాలంటే సీఎం జగన్‌మోహనరెడ్డి సీఎం అయితేనే అది సాధ్యమవుతుందని శిష్టకరణ కార్పొరేషన్ చైర్మన్ కంటిమహంతి అనూష పట్నాయిక్ తెలిపారు. ముందుగా ఆమె అరసవల్లి సూర్యనారాయణస్వామిని గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటు చేయడం ద్వారా సమీపంలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆనాడు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి శిష్టకరణాలు బీసీ డీ చేర్చారని తెలిపారు. ఆయన కుమారుడు సీఎం జగన్‌మోహనరెడ్డి శిష్టకరణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్‌తో పాటు 14 మంది డైరక్టర్లను నియమించి శిష్టకరణాలు గౌరవాన్ని పెంచారని వివరించారు. శిష్టకరణాలు ఎంతో కృతజ్ఞతాభావం కలిగిన వారని, కావున ప్రతి ఒక్క శిష్టకరణ కుటుంబం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోని శిష్టకరణ చైర్మన్‌తో పాటు డైరక్టర్లు పలు చోట్ల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. మనందరి మధ్య ఉండే నాయకులను గెలిపించుకుంటే మనకి మంచి జరుగుతుందని, ఐదేళ్లకోసారి కన్పించి కల్లబొల్లి కబుర్లు చెప్పే నేతలను నమ్మవద్దని అనూష హితవు పలికారు. 2019లో గెలిచిన తరువాత సీఎం జగన్‌మోహనరెడ్డి ఐదేళ్లుగా నిర్విరామంగా సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందించారని తెలిపారు. శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్లు సదాశివుని కృష్ణ, ఉరిటి అప్పారావు, వి అరుణకుమారిలు మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చి సంక్షేమ పథకాలను ఇంటికే చేర్చిన ఘనత సీఎం జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. సదాశివుని కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికే టెక్కలి, పలాస, శ్రీకాకుళం ప్రాంతాల్లోని స్థానిక వైసీపీ నాయకులతో కలసి సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శిష్టకరణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎంకె మహంతి, ఆలిండియా అధ్యక్షులు కె బెనర్జీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివం జ్యోతిపట్నాయిక్ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ రావులపల్లి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్టాభివృద్ధిని ఆదరించి అఖండ మెజార్టీతో జగనన్న నాయకత్వాన్ని గెలిపించండి

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని

విశాలాంధ్ర-పొందూరు: రాష్టాభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు అభివృద్ధి సంక్షేమాన్ని ఈ రాష్ట్రంలో సమాన నిష్పత్తిలో తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి స్థానిక వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పొందూరు మండలం లొలుగు రెడ్డి పేట తానేం దల్లిపేట బనాం గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు వస్తున్న ఎన్నికల్లో సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసారని ఆయన అన్నారు. .గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులను ఆదుకోవటంతో పాటు విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేశారన్నారు రాష్ట్ర సమగ్ర అభివృద్ధి అంతేస్థాయిలో సంక్షేమాన్ని ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిల పరుచుకొని ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎంతో నిబ్బరంగా పాలన ప్రజలకు అందించారన్నారు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి జడ్పిటిసి లోలుగు కాంతారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, మండల సచివాలయాలకు కోఆర్డినేటర్ బడన కృష్ణ, పొందూరు పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గుడ్ల మోహనరావు, రాష్ట్ర వైసీపీబాణిద్య విభాగ్ కార్యదర్శి బందారు జై ప్రతాప్ కుమార్, మండల వైసీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు కొన్న సత్తిబాబు, మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమారి, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి కూన రవణమ్మ, స్థానిక నాయకులు లొలుగు లక్ష్మంనాయుడు, వండాన అప్పలనాయుడు, కంబాల సూర్యారావు, తవిటి రెడ్డి రాంబాబు, రవి, రమణ, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా అభ్యర్థుల విజయానికి కృషి చేయండి

- మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్

విశాలాంధ్ర-కవిటి: వైకాపా బలపరిచిన శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ల విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లు) అన్నారు. ఈ మేరకు గురువారం మండలం లోని జగతి పంచాయతీ పరిధిలో గల చిన్నమెలియా పుట్టుగ, గోవింద పుట్టుగ, సూరి పుట్టుగ గ్రామాలలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల మాట్లాడుతూ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల చెంతకు చేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయ పార్టీలకు అతీతంగా అందజేసిన ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. స్వాతంత్రం వచ్చిన 76 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా గడచిన ఐదేళ్లలో ప్రతి ఒక్కరికి పథకాలు అందజేసిన వైకాపా ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పథకాలు కొనసాగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే క్రమంలో వైకాపా అభ్యర్థుల విజయం విషయంలో పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈనెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయను ఎంపీగా తిలక్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎన్ బాబురావు, వైస్ సర్పంచ్ భూషరాజు, ఎర్ర శ్యామ్, చుక్కా జగన్నాయకులు, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

కురుడు పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- కోటబొమ్మాళి: మండలం లోని కురుడు పంచాయతీలోని పలు సమస్యలు పరిష్కరించాలని అదే పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు నాళ్ళ అదినారాయణ (చిన్ని) టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు వినతి పత్రం అందజేశారు. తెలగ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, పంచాయతీలో నెలకొన్న సాగు, త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, పంచాయతీలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కురుడు సమస్యలు పరిష్కరిస్తానని అచ్చెన్నాయుడు నాళ్ళ అధినారాయనకు హామీ ఇచ్చారు.

పోలింగ్‌కి 48 గంటల ముందు కీలకం

ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, ప్రవర్తన నియమావళిని అనుసరించి పోలింగ్ రోజు ముందు 48 గంటల నిశ్శబ్ద (సైలెన్స్ పీరియడ్) కాలం అత్యంత కీలకమని, ఈ సమయంలో అధికారులు మరింత జాగ్రత్తగా, బాధ్యతతో తమ విధులను నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి సూచించారు. ఎన్నికల సంఘం స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసీజర్ లో పేర్కొన్న విధంగా పోలింగ్ కు 72 గంటలు, 48 గంటల ముందు తప్పక పాటించవలసిన నిబంధనలను వివరిస్తూ నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య పన్నులు, ఆదాయ పన్ను అధికారులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీములు, వ్యయ నియంత్ర అధికారులతో గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ అధ్యక్షతన ఎన్నికల వ్యయ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్లతో కలసి ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు వేసుకునే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. పోలింగ్ ముందు 48 గంటల నుంచి ఎన్నిక ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. ప్రచార సమయం ముగిసిన వెంటనే ఇతర నియోజక వర్గాలవారు వెళ్లిపోవాల్సి ఉంటుందని, కల్యాణ మండపాలు, మ్యారేజ్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, లాడ్జిలు, అతిథి గృహాలలో ఇతర నియోజక వర్గ ప్రాంతాల వారిని గుర్తించి పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రచార ఖర్చుల పర్యవేక్షణలో భాగంగా అభ్యర్థుల ఖర్చు రిజిస్టర్ల చివరి దశ తనిఖీ పూర్తి చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను మరింత పటిష్టం చేసి ఇతర నియోజక వర్గ వాహనాలు ప్రవేశించకుండా డబ్బు, మద్యం, కానుకలు వంటివి అక్రమ రవాణా జరగకుండా ముమ్మర తనిఖీ చేయాలని, రూ.50 వేలకు పైగా నగదు, రూ.10 వేలకు పైగా విలువైన వస్తువుల రవాణాను గుర్తించి స్వాధీనపరుచుకొని కేసులు నమోదు చేయాలని బృందాలకు సూచించారు. ఈ నెల 11, 12 తేదీలలో రాత్రి వేళలో ప్రత్యేక నిఘా పెట్టి సి-విజిల్, 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సమీప ప్రాంతాల్లో ఎటువంటి ప్రచారం చేయరాదని సూచించారు. ఓటు గోప్యత దృష్ట్యా మీడియా ఫొటోలు తీయరాదని కోరారు. సమావేశంలో పోలీస్ అబ్జర్వర్లు దిగంబర్ పి.ప్రధాన్, సత్యంద్ర పటేల్, ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు సందీప్ కుమార్ ఐఏఎస్, అలాగే వ్యయ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారులైన శరవణ కుమార్, కోమల్జిత్ మీనా, నవీన్ కుమార్ సోనీ, ఎస్పి జి ఆర్ రాధిక, అదనపు ఎస్పీ ప్రేమ కాజల్, అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఆర్వో గణపతిరావు, ఆయా నోడల్ అధికారులు హాజరయ్యారు.

టిడిపి విరివిగా ప్రచారం

విశాలాంధ్ర-కొత్తూరు: పాతపట్నం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు మండలం గూనబద్ర, గొట్టిపల్లి, ఇరపాడు , ఒంద్రు జోల, గూన భద్ర ఆర్,నర్ కాలనీ తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు, టీడీపీ ఎన్.డీ.ఏ కూటమి అధికారం లోకి.వస్తే సమాజం లో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగు తుంది అని అన్నారు టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు కచ్చితంగా అమలు జరుగుతాయని అన్నారు టీడీపీ సూపర్ సిక్స్ పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వర ప్రసాద్ రావు ,వై.దాస్ నాయుడు జి.కమలాకర్ ఏం.గాంధీ తదితరులున్నారు.

నిర్వాసిత గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం నిర్వాసిత గ్రామాలైన మెట్టూరు బిట్ వన్ బిట్టు టు గ్రామాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి బిజెపి జనసేన మిత్రపక్షాల కూటమి అభ్యర్థి మామిడి గోవిందరా నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే ఎన్డీఏ ప్రభుత్వం రావాలి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో నిర్వాసిత గ్రామాలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తానన్నారు.

కొర్లాం టీడీపీ ప్రచారంలో ఉప్పొంగిన అభిమానం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం కొర్లాంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభిం చింది. కొర్లాం పంచాయతీతో పాటు జీడిపుట్టుగ, జెపికొత్తూరు, సంధికొత్తూరు, శారదాపురం, మాకన్నపురం, బుషాభద్ర, సుంకిడి, బేసి రామచంద్రాపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలకు అభిమానులు పోటెత్తారు. ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలోనూ టీడీపీ అభ్యర్థి బెందాళం అశోక్ కు అభిమానులు తిలకం దిద్ది ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ గెలుపే మా లక్ష్యమని నినదించారు. జిందాబాద్ అశోక్ అంటూ నినాదాలతో గ్రామాలన్నీ హెూరెత్తాయి. జనసేన ఇచ్ఛాపురం ఇన్‌చార్జ్ దాసరి రాజు, బిజెపి ఇచ్ఛాపురం ఇన్‌చార్జ్ నిర్మలారెడ్డితో కలిసి ప్రచార ర్యాలీల్లో డాక్టర్ అశోక్ మాట్లాడారు. రాష్ట్రంలో శాంతియుతమైన సంక్షేమం, అభివృద్ధితో కూడిన పరిపాలన మళ్లీ జరగాలంటే చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని కోరారు. వైఎస్ జగన్ పాలనలో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా మారి ఈ పాలన అవినీతికి అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. చివరకు ప్రజల భూములతో చెలగాటమాడేందుకు ఏ రాష్ట్రంలోనూ లేని చట్టాలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడం జగన్ భూదాహానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో రాంబుడ్డి గణపతి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబువి మోసపూరిత గ్యారంటీలు

జడ్పీ చైర్పర్సన్, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

విశాలాంధ్ర-కవిటి: తెదేపా అధినేత చంద్రబాబువి మోసపూరిత ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలు కాదని, అవి మోసపూరిత హామీలని జడ్పీ చైర్పర్సన్,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ఎద్దేవా చేశారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలో గల శిలగం పంచాయతీ, సహోలలపుట్టుగ పంచాయతీ,రాపాకపుట్టుగ గ్రామాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మోసపోయినట్లేనన్నారు. పేదల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. జగనన్న ద్వారా మంచి జరిగి ఉంటేనే మే 13న జరగే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, మీకు సేవకురాలిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి కడియాల పద్మ,మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, ఏఎంసీ చైర్మన్ ఎన్ బాబురావు, సోంపేట మండల జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, శిలగాం, సహోలలపుట్టుగ సర్పంచ్లు కడియాల హేమలత, లక్ష్మి రవి ప్రధాన్, ఎంపీటీసీ బద్దాయి దమయంతి మురళీ, మద్దిలి ఈశ్వర్ రావు, దట్టి అజయ్, పార్టీ ముఖ్యనాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికే జై భారత్ నేషనల్ పార్టీ ఏర్పాటు

శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వెనుకబడిన వర్గాల వారికి వెన్నుదన్నుగా నిలిచి, వారి అభ్యున్నతికి పాటుపడటం కోసమే జై భారత్ నేషనల్ పార్టీ ఏర్పడిందని, ఆ పార్టీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి ఇప్పిలి సీతరాజు అన్నారు. గురువారం జై భారత్ నేషనల్ పార్టీ పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గొల్ల తిరుపతిరావుతో కలిసి పలు ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టోతో పాటు స్థానిక సమస్యలను ఏ విధంగా పరిష్కరించవచ్చుననే విషయాల్ని కూలంకుషంగా అవగాహన కల్పించారు. కొన్ని గిరిజన,అభివృద్ధి లేని ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా వారి సమస్యలను ప్రస్తావించారని, ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్నామన్నది ఎంతో ఆవేదనతో చెప్పారన్నారు. రాష్ట్రం, జిల్లాలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి జై భారత్ నేషనల్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీతారాజు అన్నారు. మే 13వ తారీఖున జరగనున్న ఎన్నికల్లో టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి జే బి ఎన్ పి ఎమ్మెల్యేగా తిరుపతిరావును ఎంపీగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. వారితోపాటు జై భారత నేషనల్ పార్టీ నాయకులు బాలకృష్ణ పట్నాయక్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.